స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 79 సంచిక 27 4-7-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

## తెలుగుదేశానికి తిప్పలు!

### తెలంగాణావాదం, చిరంజీవి రాకతో సంక్షోభం

ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు తెలంగాణా సమస్య తెలుగు దేశం పార్టీని నలిపి నలిపి నలత పెడుతున్నది. మూలిగే నక్క మీద తాటికాయ సామెతను తలపింప చేస్తున్నది. ఎన్టీఆర్ మీద తిరుగుబాటు ప్రకటించిన తర్వాత ఈ పదమూడేళ్లలో ఎప్పుడూ ఎరగనంత రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు చంద్రబాబు.



ప్రత్యేక తెలంగాణా ఉద్యమం విషయంలో మొదట నుంచి తెలుగుదేశం పార్టీ స్పష్టమైన విధానంతో నడుస్తూ వస్తున్నది. గత ఎన్నికలలో, టిఆర్ఎస్, కాంగ్రెస్‌లు కలిసి తెలంగాణా నినాదాన్ని హోరెత్తిస్తున్నా, దానివల్ల తన పార్టీకి రాజకీయ నష్టం జరుగుతున్నదని తెల్సినా, సమైక్యాంధ్ర విధానానికి కట్టుబడ్డాడు చంద్రబాబు. ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలలో కానీ, పంచాయితీ ఎన్నికలలో కానీ తన విధానాన్ని మార్చుకోలేదు. పార్టీలోని అన్ని స్థాయిల నేతలూ అందుకు సహకరించారు. కానీ ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. ప్రశాంతంగా వున్న కోనేరులో రాయి విసిరి కలకలం సృష్టించాడు దేవేంద్ర గౌడ్. ఆయన రాజేసిన నిప్పు దావానలం వలె పార్టీని దహనం చేస్తున్నది.

తెలుగుదేశంపార్టీకి భారీ స్థాయిలో కన్నం పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు దేవేంద్రగౌడ్. టిఆర్ఎస్ నుంచి తమంత తాముగా వలస వస్తామని తనను సంప్రదిస్తున్న వారిని ఆయన పట్టించుకోవడం లేదు. టిఆర్ఎస్‌ను దొరల పార్టీగా ముద్రవేసి, తనది వెనుకబడిన వర్గాలు, దళితుల పార్టీగా ప్రచారం చేసుకోవాలన్నది ఆయన వ్యూహం. అందువల్ల టిఆర్ఎస్ కంటే, టిడిపి నుంచే ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు.

అయితే తెలుగుదేశం కీలక స్థానాలలో వున్న నేతలు పలువురికి దేవేంద్రగౌడ్ తీరు నచ్చదు. పార్టీలో వున్నప్పుడే ఆయన అహంకారి అనే భావన వుండేది. అందువల్ల కడియం శ్రీహరి, ఎర్రబల్లి దయాకరరావు, నాగం జనార్ధనరెడ్డి, హరీశ్వరరెడ్డి వంటి సీనియర్లు దేవేంద్ర గౌడ్ నిష్క్రమణతో పీడ వదిలింది అన్న భావనలో వున్నారు. పార్టీ నుంచి ముఖ్యులెవరూ వలస

తొరవ 4వ పేజీలో




## తీర్మానం చేస్తే టీఆర్ఎస్‌తో దోస్తీ!

తెలుగుదేశం పార్టీని కలచి వేస్తున్న రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి తెలంగాణా నేతలు ఒక చిట్కా వైద్యం ప్రతిపాదిస్తున్నారు. రేపటి ఎన్నికలలో టిఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలన్నది ఆ ప్రతిపాదన సారాంశం. తెలంగాణా విషయంలో నిర్దిష్టమైన హామీ ఏదీ ఇవ్వకుండానే, గత ఎన్నికలలో టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల తర్వాత ఎస్సార్సీ అని, సోనియాగాంధీ నిర్ణయమని కాలయాపన చేసింది. ఇప్పుడు తెలుగుదేశం కూడా ఆ ఎత్తుగడనే అవలంభించడం మంచిదన్న వాదన బలపడుతున్నది.

మేము అధికారంలోకి వస్తే, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కోరుతూ శాసనసభలో తీర్మానం చేసి పంపుతాము; ఆ తర్వాత ఢిల్లీలో ఏర్పడబోయే ప్రభుత్వ ఇష్టం, అనే ప్రకటన చేయండి చాలు, మీతో కల్సి పొత్తు పెట్టుకొంటామని టిఆర్ఎస్ సిద్ధాంత కర్త జయశంకర్ ప్రతిపాదిస్తున్నాడు. గత నెలలో జరిగిన తెలంగాణా ఉప ఎన్నికలలో టిడిపి, టిఆర్ఎస్‌లకు 65 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఓట్ల శాతంతో తెలంగాణా మొత్తం టిడిపి గాలి ఒక ప్రభంజనం వలె వీస్తుందన్నది ఆశ. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టడానికి ఇంతకంటే మంచి మార్గం వేరేది లేదని వాదిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల తెలుగుదేశానికి కోస్తా జిల్లాల్లో కూడా పెద్ద దెబ్బ తగలదని, అక్కడ

తొరవ 14వ పేజీలో

## చిరంజీవి... వచ్చేస్తున్నాడు!

### కాశీకి వెళ్లివస్తూ తేల్చి చెప్పిన మెగాస్టార్

చిరంజీవి రాజకీయ ఆరంగేట్రం ఖరారై పోయింది. వస్తాడా రాడా అన్న సందేహానికి ఆస్కారం లేకుండా పోయింది. ఇంతకాలం ఎంత మంది ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా పెదవి విప్పని చిరంజీవి, వారణాసి నుంచి తిరిగి వస్తూ ఒక టివి ఛానల్ దగ్గర నోరు విప్పాడు. "పార్టీ పెట్టేది ఖాయం, ఆగస్టులోనే ముహూర్తం అని చెప్పేశాడు. దానితో ఆయన రాజకీయ పార్టీ మీద అపనమ్మకంతో వూగిసలాటతో వుండిన రాజకీయవాదులంతా, ఆయన ఇంటికి దగ్గరిదారి ఎటో తెలుసుకోవడానికి ఆరాటపడి పోతున్నారు. ఇటు తెలుగుదేశం, అటు కాంగ్రెస్ పార్టీలు రెండింటి నుంచి పెద్ద సంఖ్యలోనే వలసలు సాగే సూచనలు కన్పిస్తున్నాయి. తెలుగుదేశంలో సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు చిరంజీవి వైపు దృష్టి సారిస్తుంటే, కాంగ్రెస్ నుంచి మాత్రం ద్వితీయశ్రేణి నేతలు ఆ దారి ఎంచుకోవాలనుకొంటున్నారు. కాంగ్రెస్‌లో కొనసాగితే ఎమ్మెల్యే టిక్కెట్ దొరకడం దుర్లభం అన్న నిర్వేదమే వీరిని అటు వైపు మళ్లిస్తున్నది. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి జిల్లాలోనూ కీలకమైన కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నేతలు పార్టీ నుంచి నిష్క్రమించే సూచనలు కన్పిస్తున్నాయి.

చిరంజీవి పార్టీ ప్రకటన వెలువడగానే కాపు కులస్తులందరూ పాలోమని ఆ పడవ ఎక్కడం ఖాయమన్న సంగతి అందరికీ తెలుసు. అయితే, యాదవ, గౌడ వంటి బిసి కులాలు ఈ రాజకీయ పరిణామం పట్ల ఎట్లా స్పందన చూపబోతాయి అన్నది అర్థం కావడం లేదు. కాపులతో పాటుగా ఈ వర్గాలకు చెందిన ప్రజలలో కూడా ఎంత కాలం రెడ్డి, కమ్మ, వెలమ వంటి



అగ్ర కులాలకు దాస్యం చేస్తూ బ్రతకాలి అనే ప్రశ్న వుంది. తమకూ రాజ్యాధికారం దక్కాలన్నా ఆకాంక్ష వుంది. అటువంటి వారందరికీ చిరంజీవే ఒక ఆశా దీపంగా కన్పిస్తున్నట్లున్నాడు. ఆయన మీద ఏ మాత్రం నమ్మకం కల్గినా బిసి కులాలన్నీ ఏకమొత్తంగా అటు వలస వెళ్లే అవకాశం వుంది. అదే జరిగితే కాంగ్రెస్, టిడిపిలు రెండూ

తొరవ 4వ పేజీలో






# పునరావాస ప్యాకేజిని తినేశారు

పునరావాసం క్రింద లభించాల్సిన సొమ్మును దిగమింగి తనకు అన్యాయం చేశారంటూ ముత్తుకూరు మండలం పాదర్తిపాళెంకు చెందిన షేక్ అల్లాభిక్షు అనే మహిళ గోడు వెళ్ళబోసుకొంది. పాదర్తిపాళెంలో గత 30 ఏళ్ళుగా నివాసం వుంటున్నది. భర్త చనిపోవడంతో కుటుంబ పోషణ కష్టమై

**పాదర్తిపాళెం మహిళ ఆవేదన**

కష్టాలు పడుతున్న ఈమె ఇంటిని, స్థలాన్ని కృష్ణపట్నం పోర్టు అభివృద్ధిలో భాగంగా స్వాధీనం చేసుకొన్న అధికారులు పునరావాసం క్రింద అందజేయాల్సిన సహాయాన్ని ఇంతవరకు ఇవ్వకపోవడంతో న్యాయం చేయమని అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగినా పట్టించుకోవడం లేదని వాపోతుంది. దిక్కు మొక్కులేని తనకు వున్న ఇంటిని లాక్కొన్న అధికారులు, పోర్టు సిబ్బంది

తరువాయి 14వ పేజీలో




బాలలను పనికి కాకుండా బడికే పంపేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ వద్ద ఎఐవైఎఫ్ నేతృత్వంలో జరిగిన ధర్నా

# బుచ్చి కళాసాగర్ నాటకోత్సవం

ఏదైనా సంస్థను స్థాపించి నిరాటంకంగా కార్యక్రమాలను నిర్వహించడం అనేది చాలా కష్టమైన విషయం. ఓర్పు, నేర్పుతో విజయవంతంగా నాటకోత్సవాలను నిర్వహించడం, అందులోనూ గత 22 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా బుచ్చిరెడ్డిపాళెంలో నాటకోత్సవాలు జరపడం కళాసాగర్‌కే చెల్లిం

**22 ఏళ్ళుగా క్రమం తప్పని కార్యక్రమం**

దనాలి. సంస్థ అధ్యక్షుడు రమణయ్య యాదవ్ దీక్షా దక్షతలకు ఇది అద్దం పడుతుంది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం జూలై 3 నుంచి నాలుగు రోజుల పాటు నాటకోత్సవాలను జరపనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వందకుపైగా నాటికలు రాగా వాటిలో నుంచి 11 నాటకాలను ఎంపిక చేశారు. ఈ నాటకోత్సవాలకు కళాప్రియులందరూ విచ్చేసి తిలకించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# జాఫర్‌సాహెబ్ కాల్వ పనులు ఎప్పటికి జరిగేను?

జాఫర్ సాహెబ్ కెనాల్ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై, అధికారుల తీరు ఇఎన్‌సి కమీషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాను విస్మయానికి గురి చేసింది. కాంట్రాక్టర్ల పనితీరు ఆగ్రహాన్ని కల్గించింది. ఇందుకూరుపేట మండలంలో పర్యటించిన ఆయన జాఫర్ సాహెబ్ కెనాల్ 40వ ప్యాకేజ్ పనులను పరిశీలించారు. 45 కోట్ల రూపాయలతో జరిగే కెనాల్ పనులకు కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకొన్నా ఇప్పటివరకు పనులను ఇసుమంతైనా చేపట్టకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజులలో పూర్తి కావాల్సిన పనికి కాలయాపన చేయడాన్ని తప్పుపట్టారు. తాను వస్తున్నట్లు తెలుసుకొని గ్రావెల్ మాత్రం తోలిపెట్టినట్లున్నారని వ్యాఖ్యానించిన మిశ్రా, అధికారుల పనితీరు

**ఇఎన్‌సి కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సందేహం**

పైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ దువ్వూరి సురేంద్రరెడ్డి ఈ విషయాన్ని ఉన్నతాధికార్ల దృష్టికి తీసుకొని వచ్చినా కదలిక లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మిశ్రా వెంట ఇరిగేషన్ సిఇ ప్రకాశరావు, ఎస్‌ఇ రామకృష్ణారెడ్డి, డిఇ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యాశాఖాధికారి పైరవీలు**

ప్రభుత్వం క్రొత్తగా ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమం, సిబిఎస్‌ఇ సిలబస్ వల్ల ప్రాథమిక పాఠశాలలు రద్దయిపోవడం, జడ్పీ స్కూళ్ళలో విలీనం కావడం తెలిసిందే. ఈ విలీనంలో మండల విద్యాధికారులు పైరవీలకు పాల్పడు

తరువాయి 14వ పేజీలో



నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద గల జూబ్లీ హాస్పిటల్‌ను తనిఖీ చేస్తున్న జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.



నెల్లూరు జడ్పీ మీటింగ్ హాల్‌లో వ్యవసాయ భీమా పథకంపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న రాష్ట్ర గణాంక శాఖ సంచాలకులు డాక్టర్ సరోజారామారావు. ప్రక్కన జిల్లా గణాంకాధికారి విజయకుమార్ తదితరులున్నారు.

# జొన్నవాడలో మళ్లీ స్వాహా పర్వం!

రాష్ట్రంలో పేరుగాంచిన పుణ్యక్షేత్రం జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానంలో ఆగమ శాస్త్రరీత్యా పూజలు జరగడంలేదని కంచి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతిస్వామి వ్యాఖ్యానించడం, ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలలో ఉత్సవ కమిటీ కంచి స్వామి చెప్పిన పూజా విధులను కాకుండా తాము చెప్పినట్లుగా చేయాలని పూజారులపై హుకుం జారీ చేయడం తెలిసిందే. బ్రహ్మోత్సవాల సందర్భంగా నియమించిన కమిటీ ఉత్సవ భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించడంలో విఫలమైంది. ఉచిత భోజనం, ఉచిత దర్శనాలను సక్రమంగా చేయించడం మానిన పాలకమండలి ఎంఎల్‌ఏ

**16 లక్షలు డ్రా చేశారు**

భజనలో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నది. అమ్మవారి కళ్యాణం జరిగే కళ్యాణ మండపంలో స్వామి వారి చిత్రాలను ప్రక్కన పెట్టి శాసనసభ్యుని ఫోటోలను ఏర్పాటు చేయడం పెద్ద వివాదానికి తెరలేపింది. ఈ అంశంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవదాయ శాఖ కమీషనర్, జొన్నవాడకు వచ్చినప్పుడు మాత్రం భోజనం, దర్శనాలు ఉచితమని బోర్డులు

తరువాయి 14వ పేజీలో

# వ్యవసాయ కార్యాలయంలో చిమ్మచీకటి

వ్యవసాయానికి, రైతులకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కరెంటు ఇస్తుంటే ముత్తుకూరులోని వ్యవసాయశాఖ కార్యాలయం మాత్రం విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో వుంది. ఒక వైపు కృష్ణపట్నం పోర్టు వల్ల భూముల ధరలు చుక్కలనంటుతుంటే ప్రధానమైన వ్యవసాయశాఖ కార్యాలయానికి కరెంటు లేకపోవడం అక్కడి వారిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. రైతు చైతన్యయాత్రలు నిర్వహించడంతోపాటు రైతు సంఘాలు ఏర్పడుతున్న తరుణంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడం అధికారుల చేతకానితనానికి, ప్రభుత్వ కార్యాలయాల దుస్థితికి అద్దం పడుతుంది. వ్యవసాయానికి సంబం

**ముత్తుకూరు ఘనతిది**

ధించి సలహాలు, ఇతరత్రా పనులపై వచ్చే రైతులు కూర్చొనేందుకు తగిన ఫర్నిచర్ కూడా లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే రైతులు వుసూరుమంటూ నిలబడే తమ పనులను చక్కబెట్టుకోవాల్సి వస్తుంది. భరించలేని ఉక్కపోతకు అటు సిబ్బంది, ఇటు రైతులు గురి కావాల్సి వస్తున్నా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఎవరూ చర్యలు చేపట్టడం లేదు. మండలంలోని రైతులో తలా

తరువాయి 14వ పేజీలో



నెల్లూరులోని జమాతే ఇస్లామీ హింద్ శాఖ నిర్వహించిన విద్యా జాగృతి ఉద్యమంలో భాగంగా పేద ముస్లింల పిల్లలకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న షహబుద్దీన్, సుబహాన్.

# రేషన్ షాపుల ద్వారా పప్పు, నూనెలు!

## వీటినైనా సలగ్గా పంపిణీ చేయించండి!




ఈ నెల నుంచి రేషన్ షాపులు ద్వారా పామాయిల్, కందిపప్పులను పంపిణీ చేసేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ శ్రీకారం చుట్టింది. బయట మార్కెట్లో నిత్యావసరాల వస్తువులు ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలకు కొంతమేర ప్రయోజనం చేకూర్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం పై నిర్ణయం తీసుకొంది. మొత్తం జిల్లాలో తెల్లకార్డులు, అన్నపూర్ణ, అంత్యోదయ రేషన్ కార్డులు 7,01,378 వున్నాయి. వీటికిగాను పామాయిల్ 5,30,755 కిలోలు, కందిపప్పు 5,57,294 కిలోలు ప్రభుత్వం సరఫరాకు సిద్ధం చేసింది.

అయితే ఇవి ఏ మాత్రం ప్రజలకు సరిపోయే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్ని కార్డులున్నాయో అంతే మొత్తంలో పామాయిల్, కందిపప్పు ప్రభుత్వం కోటాగా విడుదల చేయాలి. బోగస్ కార్డులను దృష్టిలో వుంచుకొని తక్కువ మొత్తంలో సరఫరా చేస్తునట్లు తెలుస్తుంది. పామాయిల్ 1,70,623 కిలోలు, కందిపప్పు 1,44,084 కిలోలు తక్కువగా రేషన్‌షాపులకు సరఫరా చేయడం జరిగింది. రేషన్‌షాపులకు సరఫరా చేసే పామాయిల్ 45 రూపాయలకు, కందిపప్పు 30 రూపాయల వంతున రేషన్ కార్డు దారులకు డీలర్లు విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు రూపాయల కిలో బియ్యం మాదిరి ఈ పథకానికి తూట్లు పడకుండా చూడను పౌరసరఫరాల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఈ పథకం ఒట్టిదౌతుంది.


నెల్లూరు మూలాపేటలోని రామయ్యబడిలో ఓ తరగతి గది సౌందర్యం.

# దుస్థితిలో కార్పొరేషన్ స్కూళ్లు!

నెల్లూరు నగర హోదాని సంత రించుకొన్నది. పట్టణం నుంచి నగరం కావడంతో పేరు మార్పు తప్ప ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడలేదు. రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సమస్యలు యధాతథంగా జనాన్ని పట్టి పీడిస్తూనే వున్నాయి. నగరంలోని విద్యార్థులు చదువుకొనేందుకు కనీసపాటి సౌక ర్యాలు లేని కార్పొరేషన్ స్కూళ్లలో అర కొర వసతులతోనే, విద్యార్థులు పాఠాలు నేర్చుకోవాల్సిన దుర్గతి సింహపురి విద్యార్థి లోకానికి పట్టిందంటే మన పాలకులు, అధికారులు ఎంతగా కుంభ కర్ణ నిద్రలో వున్నారో తెలుస్తుంది. కార్పొరేషన్ స్కూళ్లను ఒక్కసారి పరిశీలించి నట్లయితే పెచ్చులూడి శ్లాబ్ కూలి పోయే ప్రమాదకర పరిస్థితులలో బిక్కు బిక్కుమంటూ విద్యార్థులు చదువుకో వాల్సి వస్తుండడంతో తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

### బిల్డింగ్‌లు దెబ్బతిన్నాయి అయ్యోర్లు లేరు!

కార్పొరేషన్ పరిధిలో మొత్తం 65 పాఠ శాలలు వుండగా వీటిలో 43 ప్రాథ మిక పాఠశాలలు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు వున్నాయి. అన్ని పాఠశాలల్లో సమ స్యలు కొలువు తీరి వున్నాయి. మూలా పేట రామయ్యబడి, ఎసినగర్ ఎలిమెం టరీ స్కూలు, పప్పులవీధిలోని హైస్కూ ళ్లలో అయితే పరిస్థితి మరీ అధ్వాన్నం. కిటికీలకు తలుపులు లేక శిథిలావస్థకు చేరుకొని వున్నాయి. బాలికల పరిస్థితి మరీ ఘోరం. టాయిలెట్లు లేక వారు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఉపాధ్యాయుల ఖాళీలు సంగతి సరా సరి. 2000 సంవత్సరం నుంచి గత ఏడు సంవత్సరాలుగా పోస్టుల భర్తీ జరగకపోవడంతో ఒకరిద్దరు ఉపాధ్యా యులే విద్యాబోధన చేయాల్సి వస్తుంది. వెంకటేశ్వరపురం, జెండావీధి, కర్నాల

తరువాయి 14వ పేజీలో




# ఆర్మ్‌డ్ రిజర్వులో అంతులేని అవినీతి

పోలీసుల్లో ప్రత్యేకమైన ఆర్మ్‌డ్ రిజర్వు విభాగం పీకల్లోతు అవినీతిలో కూరకపోయివుంది. జిల్లా పోలీసు కార్యాలయం కేంద్రంగా పనిచేసే ఈ విభాగానికి ఓ డిఎస్పీ నేతృత్వం వహిస్తారు. పోలీసు వాహనాల మంది వెడ్డలు, డీజిల్ పట్టించడం, స్పెషల్

### ఆర్‌ఐల ఇష్టారాజ్యం

పార్టీలు ఈ డిఎస్పీ పర్యవేక్షణలో నడుస్తుంటాయి. ఆర్మ్‌డ్ రిజర్వు పోలీస్ విభాగంలోని డిఎస్పీ సాంబశివరావు గత ఏడాది హైదరాబాద్‌కు బదిలీ అయ్యి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన బాధ్యతలను ఆర్‌ఐలు అంజిరెడ్డి, శ్రీనివాసులు చూస్తున్నారు. వీరు పోలీసు వాహనాల రిపేర్లలోనూ, డీజిల్ అమ్ముకోవడంలో చేతివాటం చూపిస్తున్నారు. వీరిలో ఒక ఆర్‌ఐ అయితే చెముడుగుంటలోని పోలీస్ ట్రైనింగ్ స్కూల్‌లో తన బంధువు చేత క్యాంటిన్ పెట్టించాడు. 50 పొట్టేళ్లు కొని వీటిని ట్రైనింగ్ స్కూల్ పరిసరాల్లో మేపుతూ పోలీస్ ట్రైనీలను గొర్రెల కాపరులను చేసాడు. పంపకాల విషయంలో ఇద్దరు ఆర్‌ఐలకు విభేదాలు రావడంతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో బాహా బాహికి దిగి పోలీసుల పరువు పోగొట్టారు. మార్కెట్‌లో కన్నా పోలీసు ఆఫీసులో ఐదు రూపాయల తక్కువకే లీటర్ డీజిల్ పడుతుండడంతో పని వున్నట్లు వెళ్లి కొందరు డీజిల్ పట్టించు

తరువాయి 14వ పేజీలో

# ఇందిరక్రాంతి పథం సిబ్బందికి మంచిరోజులు



జిల్లాలోని ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న సిబ్బందికి మంచి రోజులు రానున్నాయి. వీరందరిని రెగ్యు లర్ చేయడంతోపాటు జీతభత్యాలు కూడా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2002 సంవత్సరంలో ప్రారంభించిన "వెలుగు" పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇందిరాక్రాంతి పథంగా పేరు మార్పు చేయడం జరిగింది. ప్రస్తుతం ఇందులో పనిచేస్తున్న సిబ్బంది మొత్తం కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింప బడిన వారే. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలతో మమేకమై కలిసి పని చేయా లన్న సంకల్పంతో ఉత్సాహవంతులైన యువతీ, యువకుల నియామకం చేప ట్టారు.

ఇందిరాక్రాంతి పథంను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో ప్రభుత్వం విలీనం చేయడంతో రెండింటికి ఒకే ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షణ చేస్తున్నారు.

### రెగ్యులర్ చేస్తున్నారు జీతాలు పెంచుతున్నారు

ప్రస్తుతం ఇందిరాక్రాంతి పథంలో 16 మంది ఎపిఎంలు, 40 మంది కమ్యూ నిటీ కో-ఆర్డినేటర్లు విధులు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వం వీరి పని విధానాన్ని పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ చేయ డంతో పాటు మంచి వేతనాలు అందిం చాలన్న నిర్ణయం తీసుకోవడం హర్షిం చదగ్గ పరిణామం. ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రారంభమైన వెలుగు పథకం కాలక్రమేణ ఇందిరాక్రాంతి పథంగా పేరు మార్చారు.

ప్రపంచ బ్యాంకు నిధులు గడువు 2007 సెప్టెంబర్ నాటికి ముగి సింది. తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సంయుక్తంగా ఇందిరా క్రాంతి పథంకు నిధులు సమకూరుస్తున్నాయి. ప్రస్తుతం అన్ని రకాల పెన్షన్లు, పావలా వడ్డీ రుణాలు, భూమి కొనుగోలు పథకం, పొదుపు గ్రూపులకు రుణాలు

తరువాయి 14వ పేజీలో

# మద్యం వద్దంటూ కదం తొక్కిన మహిళలు!

**మద్యం షాపులు వాటికి అనుబంధంగా బెల్ట్ షాపుల సంస్కృతిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు రోజా నేతృత్వంలో నెల్లూరులో నిర్వహించిన నిరసన ప్రదర్శనకు అనూహ్య స్పందన వచ్చింది.**

నెల్లూరు నగరం ఒక్కసారిగా పసుపు బారింది. జూన్ 28 తేదీ తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మద్యపానానికి, బెల్టుషాపులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించడంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వివిధ ప్రాంతాల నారీమణులు పసుపు జెండాలను చేతబూని సింహపురి వీధుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కదం తొక్కడంతో రోడ్లన్నీ పసుపు రంగును పులుముకొన్నాయి. మద్యం రక్కసిని రూపుమాపేందుకు కొంగు బిగించిన మహిళలు పురవీధుల్లో సింహగర్జన చేస్తుంటే 12 ఏళ్ళ క్రిందటి స్మృతులు నెల్లూరీయుల మదిలో మెదిలాయి. సారాకు, మద్యపానానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో మొట్టమొదట జిల్లాలోని మహిళాలోకం తిరుగుబాటు చేయడం, గ్రామాల్లో మద్యపానానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించడంతో జాతి యావత్తు ఒక్కసారి నెల్లూరు సీమ వైపు చూసింది. ముఖ్యంగా దూబగుంట గ్రామాన్ని గురించి, ఆ గ్రామస్తురాలు రోశమ్మ గురించి, మద్యనిషేధ ఉద్యమంలో ఆమె పోషించిన కీలక ప్రాత గురించి ఎవరికీ ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేకపోయినా ఈసందర్భంగా మరో మారు దూబగుంట రోశమ్మ గురించి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. ముదిమి వయసులోనూ మహిళల్లో చైతన్యం నింపేందుకు, మద్యం వల్ల కలిగే అనర్థాలు, కుటుంబం ఎంతగా చిందరవందర అవుతుందో, మద్యం రక్కసి కారణంగా ఎలా పచ్చని కుటుంబాలు వీధుల పాలవుతాయో తెల్పడం తోపాటు తోటి మహిళలను సమీకరించి ఆమె వేసిన తొలి అడుగు ప్రపంచస్థాయిలో నెల్లూరు జిల్లా పేరు మారుమ్రోగేలా చేసింది. దూబగుంట గ్రామంలో ప్రారంభమైన మద్యపాన వ్యతిరేక ఉద్యమం ప్రచండమై దశదిశలా వ్యాపించి రాష్ట్రంలో మద్యపాన నిషేధం విధించే వరకు ఉధృత స్థాయిలో జరిగిన విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. ఉద్యమం ఆధారంగా పలువురు రాజకీయంగా ప్రాముఖ్యత సంపాదించుకొన్న విషయమూ తెలిసిందే. రాష్ట్ర రాజకీయాల్లో తదనంతరం సంభవించిన పరిణామాల వల్ల మద్యనిషేదానికి తూట్లు పడ్డాయి. రాష్ట్ర ఖజానాకు ఆదాయవనరైన మద్యంపై నిషేధం విధించి కోట్లాది రూపాయల ఆదాయాన్ని పోగొట్టుకోవడం అప్పటి గద్దెనెక్కిన ముఖ్యమంత్రికి నచ్చక మద్య నిషేదాన్ని ఎత్తివేసి రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు ద్వారాలు తెరవడంతో ఆనాటి నుంచి నేటివరకు నిరాటంకంగా మద్యం ఏరులై పారుతున్నది. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మంచినీళ్లు దొరకవేమోగానీ మద్యం దొరకని ప్రాంతాలంటూ వుండవంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. మద్య నిషేధాన్ని ఎత్తివేయడంతో ప్రపంచంలో మద్యపాన రక్కసికి వ్యతిరేకంగా పోరాటం చేసిన దూబగుంట గ్రామము, ఆ గ్రామస్తురాలు రోశమ్మ ఎవరికీ గుర్తులేకుండా పోయింది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం చేపట్టినా ఖజానాకు కోట్లాది రూపాయలను తెచ్చియిచ్చే పాడిగేదెలాంటి మద్యం అమ్మకాలను నానాటికి పెంచుకొంటూ పోవడమే తప్ప ప్రజల మనోభావాలను, మద్యం వల్ల ఏర్పడే నష్టాలు, కుటుంబాల్లో కలిగే కష్టాలు గురించి ఆలోచించేవారు లేకుండా పోయారు. మద్యం షాపుల వేలం పాటల్లో లక్షలు వెచ్చించి షాపులను దక్కించుకొన్న మద్యం వ్యాపారులు తమ ఆదాయాన్ని పెంచుకొనేందుకు మద్యం షాపులకు అనుగుణంగా బెల్టు షాపులకు శ్రీకారం చుట్టడంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా, గుడి, బడి అన్న వ్యత్యాసం లేకుండా ప్రతి చోటా బెల్టుషాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. మద్యం వ్యాపారులు కోట్లు గడిస్తుంటే కూలీనాలీ చేసుకొనే సన్నజనం, రెక్కాడితేగాని డొక్కాడని పేదలు తమ సంపాదనలను త్రాగుడుకు ఖర్చుపెడుతూ ఇళ్లు, ఒళ్లు గుల్లచేసుకొంటున్నారు. ఈ పరిస్థితులలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తామని తాము చేపట్టిన మీకోసం యాత్రలో స్పష్టం చేయడం, తెలుగు మహిళలు ఆ దిశగా కొంగు బిగించి బెల్టుషాపుల భరతం పట్టడంతో పాటు మద్యపాన నిషేధం విధించాలని గత శాసనసభ ఎన్నికల్లో దశలవారీగా మద్యనిషేధం విధిస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాట నిలుపుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీనిలో భాగంగానే 28వ తేది నెల్లూరు నగరంలో వేలాది మంది మహిళలు ర్యాలీ నిర్వహించడం తోపాటు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిపారు. ఈ సందర్భంగా తెలుగు నేతల నుంచి సేకరించిన అభిప్రాయాలు వారి మాటల్లోనే ఇస్తున్నాం. చదవండి.



నెల్లూరు పురవీధుల్లో మద్యాన్ని వ్యతిరేకిస్తూ మహిళల ప్రదర్శన.



మద్యం వద్దంటూ నెల్లూరులో జరిగిన ప్రదర్శనకు తరలివచ్చిన అశేషజనవాహిని మధ్య తెలుగు మహిళా నేత రోజా.

## మహిళలు సత్తా చూపాలి



రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఒకవైపు నిత్యావసర వస్తువులు ధరలు చుక్కలనంటుతున్నాయి. మరోవైపు రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది. ఎక్కడ చూసినా బెల్టుషాపులే. ప్రజల సొమ్ము దోచుక తినడం తప్ప ప్రభుత్వానికి ప్రజల బాగోగులు పట్టవు. విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల ప్రజలు ఇళ్లు, ఒళ్లు గుల్లచేసుకొంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పిన ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా, హత్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారు. గత సంవత్సరం కంటే మిన్నగా మద్యం టెండర్లు అధిక రేటు చెల్లించను వ్యాపారులు పోటీపడ్డారంటే ప్రభుత్వం ఎంతగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తుందో తేటతెల్లమవుతుంది. ప్రభుత్వానికి ఆదాయం వుంటే వుండొచ్చుగాని రాష్ట్రంలో మాత్రం మద్యం వల్ల నేరాలు పెరుగుతాయి. బాలికలపై అత్యాచారాలు ఇప్పటికే పెరిగాయి. గృహహింస పెచ్చుమీరుతుంది. యాక్సిడెంట్లు ఎక్కువే. ప్రభుత్వం మెడలు వంచి మద్య నిషేధం విధించే వరకు బెల్టుషాపుల తొలిగే వరకు ఎక్కడికక్కడ మహిళల ఉద్యమించాలి; తిరగబడాలి.

*రోజా, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు.*

## అరాచక పాలన

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది. ప్రతి దానికి రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు వుండటం లేదు. జలయజ్ఞంలో దోచుకోవడమే కాక బెల్టు



షాపులు, మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారు.

*ఉక్కాల రాజేశ్వరమ్మ, మాజీ ఎమ్మే.*

## ప్రజలే బుద్ధి చెబుతారు!

ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, మంత్రులు రోశయ్య తదితరులు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ సాధారణ ప్రజానీకం జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. వారి ఆదాయాలను పెంచేస్తూ తమ ఖజానా నింపుకొంటున్నారు. జలయజ్ఞంలో కమీషన్లు తీసు



కొన్న ముఖ్యమంత్రి, ఇతరులు అన్ని రకాలుగా ప్రజలను దోచుకొంటున్నారు. లెక్కలు చెప్పే ఆర్థిక మంత్రి రోశయ్య ప్రతి వస్తువుపై అదనంగా పన్ను విధిస్తుండడంతో ప్రజలపై అదనపు భారం పడుతుంది. లక్షల్లో వున్న మద్యం అమ్మకాలను కోట్లలోకి తీసుకెళ్లిన రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలు తగిన రీతిలో బుద్ధి చెపుతారు.

*సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.*

## ఇచ్చిన వాగ్దానం ఏమైంది?

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో దశలవారీగా మద్యనిషేధం విధిస్తామని మాట ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత ఆ హామీని గాలికి వదిలేసి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ప్రభుత్వమే అమ్మకాలను ప్రోత్సహిస్తుండడంతో విచ్చలవిడిగా



బెల్టుషాపులు వెలిశాయి. పేదలు మద్యానికి బానిసలై ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని చేసిన వాగ్దానం మేరకు మద్య నిషేధం అమలు చేయాలి. లేకపోతే వచ్చే ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెబుతారు.

*నువ్వుల మంజుల, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు.*

